కేఎంసీలో ఏజెన్సీ సర్టిఫికెట్ల దందా

ల్యాబ్ అసిస్టెంట్లకు టెక్నీషియన్లుగా పత్రాల అందజేత

వరంగల్‌చౌరస్తా, ఫిబ్రవరి 14: కాకతీయ మెడికల్ కళాశాల ఆవరణలోని సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ కేంద్రంగా ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలు సర్టిఫికెట్ల దందా కొనసాగిస్తున్నాయి. దవాఖానలో వైద్యసేవలు ప్రారంభించడానికి ముందు మూడు ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా ఏడుగురు ల్యాబ్ టెక్నీషియన్లు, 12 మంది ల్యాబ్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకున్నారు. విద్యార్హతలు ఒకేలా ఉన్నా అవసరాన్ని బట్టి టెక్నీషియన్లుగా, అసిస్టెంట్లుగా విధుల్లోకి తీసుకున్నారు. జాయినింగ్ ఆర్డర్స్ ఇచ్చే సమయంలో టెక్నీషియన్, అసిస్టెంట్‌గా నియామక పత్రాలు అందించారు. ఇటీవల ప్రభుత్వం ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే, ల్యాబ్ అసిస్టెంట్లకు టెక్నీషియన్లుగా అనుభవ సర్టిఫికెట్లు అందించేందుకు ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ చిలుక మురళితోపాటు వైద్యాధికారులకు తప్పు డు సమాచారం అందించారు. ఇందుకోసం సిబ్బంది ఏజెన్సీలకు కొంత నగదు ముట్టజెప్పినట్లు తెలిసింది. వైద్యాధికారులను తప్పుదోవపట్టించిన విషయం బయటకు పొక్కడంతో అప్రమత్తమైన అధికారులు ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలను మందలించారు. అంతేకాకుండా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వైద్యాధికారులు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించాలి

కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

వరంగల్, ఫిబ్రవరి 14: తడి, పొడి చెత్త వేర్వేరుగా అందించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. పోతన నగర్‌లోని కంపోస్ట్ యూనిట్‌ను శుక్రవారం ఆమె తనిఖీ చేశారు. గ్రేటర్‌లోని కొన్ని డివిజన్లను మోడల్‌గా ఎంపిక చేశామని, ఆయా ప్రాంతాల్లో చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌లోని డ్రై రిసోర్స్ సెంటర్‌ను పరిశీలించి, పొడి చెత్తను వేరు చేసే విధానాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి, ఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, శానిటరీ సూపర్‌వైజర్ భాస్కర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శ్యామ్‌రాజ్, వెంకన్న, ఐటీసీ వావ్ ప్రతినిధులు పవన్, గౌతమి పాల్గొన్నారు.

యూనిట్‌ను పరిశీలిస్తున్న గ్రేటర్ కమిషనర్

ఆ రెండు గ్రామాల్లో ఎంపీటీసీలు పెంచాలి

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ

సమావేశంలో మాట్లాడుతున్న నామాల సత్యనారాయణ

నర్సంపేట, ఫిబ్రవరి 14: ఓటర్లు ఎక్కువ ఉన్న గ్రామాల్లో రెండు ఎంపీటీసీ స్థానాలు చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అధికారులను కోరారు. పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గురిజాల, ఇటుకాలపల్లి గ్రామాల్లో ఓటర్లు ఎక్కువగా ఉన్నట్లు చెప్పారు. ఇటుకాలపల్లిలో 4,904, గురిజాలలో 6,029 ఓట్లు ఉన్నట్లు వివరించారు. ఆ రెండు గ్రామాల్లో రెండు చొప్పున ఎంపీటీసీ స్థానాలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, క్లస్టర్ ఇన్‌చార్జిలు మోతె పద్మనాభరెడ్డి, మోటూరి రవి, కందుల రాజిరెడ్డి, పుప్పాల భీమయ్య, దార రాజేందర్, పాశికంటి శంకర్‌లింగం పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలి

నర్సంపేట, ఫిబ్రవరి 14: ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐకేపీ ఏపీఎం కుందేళ్ల మహేందర్ అన్నారు. పట్టణంలోని ఆదర్శ మండల సమాఖ్య కార్యాలయంలో మానవ అభివృద్ధి సూచికలపై నాలుగు క్లస్టర్ల మహిళా సంఘాలకు 4 రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని ఆయన సూచించారు. పిల్లల పోషణ, రక్తహీనతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. శిక్షణలో గ్రహించిన విషయాలను విధిగా అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆదర్శ మండల సమాఖ్య అధ్యక్షురాలు వీణ, కవిత, స్వేత, సీసీలు యాకూబ్, శోభ, వనమ్మ, వీవోఏలు తండా రాణి, శ్రీను, లక్ష్మణ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE

★ ఉర్సుగుట్ట నుండి ఖాజీపేట్ వెళ్ళు 150 ఫీట్ల రోడ్డు ప్రక్కన భట్టుపల్లి SR Prime Schoolకు ఎదురుగా గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2BHK Independent Houses అమ్మకానికి కలవు. సెల్: 7660008666/8309035091
NTW-27793

WANTED

jobs Apply Now!

★ Wanted PRO's / Agents for MBBS, B.Tech Abroad Admissions. Contact Immediately Cell: 8121554649
NTW-326594

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

GOLD FINANCE

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916. స్పాట్ క్యాష్.
NT-337308

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

మహాశివరాత్రికి ఏర్పాట్లు చేయాలి

- తాగునీరు, విద్యుత్, పార్కింగ్ సౌకర్యం కల్పించాలి
- ఆలయాల పరిసరాల్లో రోడ్లకు మరమ్మతులు చేయాలి
- సమీక్షలో కలెక్టర్ సత్యశారద

కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ సత్యశారద

ఖిలావరంగల్, ఫిబ్రవరి 14: మహా శివరాత్రిని పురస్కరించుకొని ఆలయాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు. ఈ నెల 26న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయాల్లో ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం ఆమె కలెక్టర్ కార్యాలయంలో సమీక్షించారు. శివరాత్రి సందర్భంగా జిల్లాలోని ప్రధాన శైవక్షేత్రాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారన్నారు. ఈ సందర్భంగా భక్తులకు మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. దేవాదాయ శాఖ ద్వారా కాశీబుగ్గలోని కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయం, ఖిలావరంగల్‌లోని స్వయంభూ శ్రీశంభులింగేశ్వరస్వామి ఆలయం, స్టేషన్‌రోడ్‌లోని ఆకారపు బొమ్మలగుడి, జేపీఎన్‌రోడ్‌లోని దుర్గేశ్వరాలయం, మట్టివాడలోని భోగేశ్వరాలయంతోపాటు ప్రధాన ఆలయాల్లో దైనందిన కార్యక్రమాలతోపాటు విశేష పూజలు నిర్వహించాలని కోరారు. రుద్రాభిషేకం, సామూహిక బిల్వార్చన, రుద్రహోమం, ప్రవచనాలతోపాటు క్యూలైన్ మేనేజ్‌మెంట్, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు తగిన ఏర్పాటు చేయాలన్నారు. తాగునీటి వసతి, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ఆలయాల పరిసరాల్లో సరిపడా విద్యుత్, వాహన పార్కింగ్, చలువ పందిళ్లు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయాల ప్రాంతాల్లోని అప్రోచ్ రోడ్లు సరిగా లేకపోతే మరమ్మతులు చేపట్టాలని జీడబ్ల్యూఎంసీ అధికారులను ఆదేశించారు. అలాగే, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా, ఆలయాల వద్ద వైద్య శిబిరాలు, అగ్నిమాపక వాహనాలు, తగినంత పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. సమీక్షలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ సునీత, ఈవో రత్నాకర్‌రెడ్డి, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్‌రావు, డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు, బల్దియా ఉప కమిషనర్ ప్రసన్నరాణి, ఈఈలు మహేందర్, శ్రీనివాస్, ఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్, వేయిస్తంభాల ఆలయ ప్రధాన అర్చకుడు గంగు ఉపేంద్రశర్మ పాల్గొన్నారు.

గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవేకి సహకరించాలి

గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణానికి రైతులు తమ భూములు అందించి సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. సంగెం గ్రామానికి చెందిన రైతులతో ఆమె చర్చించారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దేశాభివృద్ధికి రహదారులు చాలా అవసరమన్నారు. హైవే ద్వారా జిల్లా చాలా అభివృద్ధి చెందుతుందన్నారు. సమావేశంలో ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, తహసీల్దార్ రాజ్‌కుమార్, సూపరింటెండెంట్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

'హామీలు అమలయ్యే వరకూ పోరాటం'

నర్సంపేట, ఫిబ్రవరి 14: గత ఎన్నికల ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలయ్యే వరకూ విస్తృతంగా పోరాటాలు నిర్వహిస్తామని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బోగి పాణి, జక్కుల తిరుపతి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నెల 20న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమ వాల్ పోస్టర్లను శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఆవిష్కరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయన్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజేందర్, సాంబన్న, ప్రదీప్, పూలక్క, రంజిత్, అజయ్ పాల్గొన్నారు.

గుడుంబా తయారీ కేంద్రాలపై దాడులు

నెక్కొండ, ఫిబ్రవరి 14: మండలంలోని మహబూబ్‌నాయక్ తండాలో గుడుండా తయారీ, విక్రయ కేంద్రాలపై పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించారు. ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో పోలీసులు గుడుంబా తయారీ సామగ్రి, 1500 లీటర్ల బెల్లం పానకం, 25 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. బెల్లం పానకం, సామగ్రిని ధ్వంసం చేశారు. గుడుంబా తయారు చేస్తున్న భూక్యా సరోజ, భూక్యా వాలిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నెక్కొండ, ఫిబ్రవరి 14: అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పటుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. మండలంలోని సాయిరెడ్డిపల్లెలో శుక్రవారం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, పర్వతగిరి మండలం కల్లెడకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ దాసరి సారయ్య ల్యాబర్తి వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే వెంబడించి ట్రాక్టర్‌ను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి, డ్రైవర్‌పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై చెప్పారు.

'ఉచితాలపై జడ్జిల వ్యాఖ్యలు బాధాకరం'

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 14: రైతు కూలీలు, పేదలకు ఇస్తున్న ఉచితాలపై న్యాయమూర్తుల వ్యాఖ్యలు బాధాకరమని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో తెలిపారు. రైతు కూలీలు, అసంఘటిత కార్మికులు, చేతివృత్తులు, పేదలకు ప్రభుత్వాలు అందిస్తున్న ఉచిత పథకాలకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తులు వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. కష్టపడి దేశ సంపదను ఉత్పత్తి చేసిన శ్రమజీవులకు ఆ సంపదలో న్యాయమైన వాటా లభించేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాలకు సూచనలు చేయాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

గంజాయి పట్టివేత?

ఖానాపురం, ఫిబ్రవరి 14: మండలకేంద్రం శివారు ఎఫ్‌సీఐ గోదాముల సమీపంలో పోలీసులు శుక్రవారం గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఒడిశా రాష్ట్రం నుంచి కారులో వరంగల్‌కు తరలిస్తున్న గంజాయిని విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి 5 కిలోలకు పైగా గంజాయిని స్వాధీనం చేసుకుని, ఇద్దరు నిందితులను అదుపులోకి విచారిస్తున్నట్లు సమాచారం.

'108'లో మహిళ ప్రసవం

వర్ధన్నపేట, ఫిబ్రవరి 14: పురుటి నొప్పులో ఆసుపత్రికి వెళ్తున్న గర్భిణి 108 వాహనంలో ప్రసవించిన ఘటన వర్ధన్నపేటలో జరిగింది. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని డీసీతండాకు చెందిన భూక్యా కవితకు పురుటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. దీంతో 108 సిబ్బంది వాహనంలో వర్ధన్నపేట ఆసుపత్రికి తరలిస్తుండగా నొప్పులు తీవ్రమయ్యాయి. వెంటనే 108 ఈఎంటీ మహేశ్, పైలెట్ కుమార్‌యాదవ్ కవితకు అవసరమైన చికిత్స అందించడంతో వాహనంలోనే పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఈ సందర్భంగా సిబ్బందికి కవిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

'వసతి గృహ భవనం నిర్మించాలి'

నర్సంపేట, ఫిబ్రవరి 14: ద్వారకపేట రోడ్డులోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహ భవనం నిర్మించాలని ఏబీఎస్ఎఫ్, డీఐఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో కార్యాలయ అధికారులకు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు రాజు, రమేశ్ మాట్లాడుతూ బాలికల వసతి గృహం శిథిలావస్థకు చేరుకుందన్నారు. వెంటనే కొత్త భవనం నిర్మించాలన్నారు. కార్యక్రమంలో సురేశ్, కుమార్, రవి, వెంకన్న, దేవేందర్, తిరుపతి పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

కాశీబుగ్గ, ఫిబ్రవరి 14: ఢిల్లీలో ఈ నెల 24 నుంచి నిర్వహించనున్న ఏఐసీసీటీయూ కార్మిక జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు అక్కెనపల్లి యాదగిరి పిలుపునిచ్చారు. ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ గేటు ఎదుట శుక్రవారం కరపత్రాలు ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా కార్మికుల హక్కులు సాధించుకోవాలంటే సంఘాన్ని బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రావిరాకుల ప్రసంగి, పట్టెం మొగిలి, సదయ్య, శంకర్, సంపత్, మాలతి, మనీలా, కానుగంటి రాజు, ఓదెలు ప్రేమ్ కుమార్, రాజు, కందాల, నీలమ్మ, సునీత, ఓంకార్ పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు విడుదల

నర్సంపేట, ఫిబ్రవరి 14: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) డిసెంబర్-2024లో నిర్వహించిన బీఏ, బీకాం, బీఎస్సీ, (లైఫ్ సైన్సెస్), బీఎస్సీ (ఫిజికల్ సైన్సెస్), మొదటి, మూడో సెమిస్టర్ పరీక్ష ఫలితాలను కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రాంచంద్రం, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ ప్రొఫెసర్ కట్ల రాజేందర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ విడుదల చేశారు. బీఎస్సీలో 41.67 శాతం, బీఏలో 50 శాతం, బీకాంలో 54.55 శాతం, ఓవరాల్‌గా 47.30 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ

శివ కోటేశ్వర్లుకు నివాళులర్పిస్తున్న ఎర్రబెల్లి

రాయపర్తి, ఫిబ్రవరి 14: మండలంలోని బురహాన్‌పల్లికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త శివ కోటేశ్వర్లు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గ్రామానికి చేరుకొని శివ కోటేశ్వర్లు మృతదేహానికి పూలమాల నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట తాళ్లపల్లి రాజు, బాపురెడ్డి, దొంతూరి కుమార్ ఉన్నారు. ముందుగా ఎర్రబెల్లి మండలంలోని మైలారంలో నిర్వహిస్తున్న మారెమ్మ, దుర్గామాత ఉత్సవాలకు హాజరయ్యారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహానాయక్, జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్, పూస మధు, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, లేతాకుల రంగారెడ్డి, మధుకర్‌రెడ్డి, సంది దేవేందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, బిల్లా వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పట్టణ నూతన కార్యవర్గం ఎన్నిక

మధుసూదన్

వర్ధన్నపేట, ఫిబ్రవరి 14: బీఆర్ఎస్ వర్ధన్నపేట పట్టణ కమిటీని మాజీ మంత్రి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోధుమల మధుసూదన్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తోటకూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా అజీమ్, ఉపాధ్యక్షులుగా కంజర్ల మహేశ్, భూక్యా రామన్న, కందుగుల నర్సయ్య, కార్యదర్శులుగా పడిశాల సతీశ్, మైస వీరేందర్, సంయుక్త కార్యదర్శిగా ఆలకుంట్ల సుధాకర్, ప్రచార కార్యదర్శిగా తుమ్మల శ్రీధర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ముత్యాలు, కోశాధికారిగా సోహెల్, సభ్యులుగా దుబాసి కొమురయ్య, మర్రిపుడగల ప్రసాద్, మైబెల్లి, వాంకుడోత్ వెంకన్న, సపావట్ వెంకన్న, శివరాత్రి తిరుపతి, గుండె శేఖర్ ఎన్నికయ్యారు. అలాగే, అనుబంధ కమిటీలను ఎన్నుకున్నారు. యువజన విభాగం పట్టణ అధ్యక్షుడిగా తిరుపతి సురేశ్, బీసీ సెల్ అధ్యక్షుడిగా ఆరెల్లి నాగరాజు, మహిళా సెల్ అధ్యక్షురాలిగా ఈరెల్లి యాకమ్మ, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా రహీం, కార్మిక సెల్ అధ్యక్షుడిగా భూమ రమేశ్, రైతు విభాగం అధ్యక్షుడిగా కోదాటి దేవేందర్‌రావు, ఎస్టీసెల్ అధ్యక్షుడిగా ఆంగోత్ రాము, ఆటో యూనియన్ అధ్యక్షుడిగా కన్నం కుమార్ ఎన్నికయ్యారు.

'ఆర్యవైశ్య మహాసభ' ఆత్మీయ సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

వరంగల్‌చౌరస్తా, ఫిబ్రవరి 14: వరంగల్, హనుమకొండ జిల్లాల ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యుల ఆత్మీయ సమావేశం వరంగల్ స్టేషన్‌రోడ్‌లో శుక్రవారం జరిగింది. వరంగల్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు అమరావది లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్యవైశ్యుల ఐక్యత, సేవా కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అందించిన స్థలాల్లో భవన నిర్మాణాలు చేపట్టడంతోపాటు ఆర్యవైశ్య విద్యార్థులకు భవిష్యత్‌లో వసతి గృహాలు ఏర్పాటు చేస్తామన్నారు. భవన నిర్మాణాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న హాస్టల్స్ నిర్వహణతోపాటు మహాసభ అభివృద్ధికి వినియోగిస్తామన్నారు. సమావేశంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు, సంఘాల ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

మాట్లాడుతున్న ప్రాజెక్టు మేనేజర్ కవిరాజ్

సంగెం/గీసుగొండ, ఫిబ్రవరి 14: మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సర్వోదయ ఆర్గనైజేషన్ ప్రాజెక్టు మేనేజర్ కవిరాజ్ అన్నారు. గవిచర్లలో శుక్రవారం సర్వోదయ యూత్ ఆధ్వర్యంలో మహిళలకు చట్టాలపై శిక్షణ ఇచ్చారు. మహిళలు, ఆడపిల్లలపై జరుగుతున్న హింసను నివారించాలంటే మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్వోదయ సిబ్బంది వాణి, అక్తర్, మహబూబ్‌పాషా, హెల్త్ వర్కర్స్ సంధ్య, పద్మ, అంగన్‌వాడీ టీచర్ హేమలత, కమిటీ సభ్యులు ఉమ, భావ్య, సునీత పాల్గొన్నారు. అలాగే, గ్రేటర్ వరంగల్ ధర్మారంలో గ్రామైక్య సంఘాల సభ్యులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సఖీ కేంద్రం కో ఆర్డినేటర్ స్వప్న మాట్లాడుతూ మహిళలు, పిల్లలు, వృద్ధుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంతరం పని చేస్తున్నాయని, గృహహింస చట్టం, బాల్య వివాహాల నిర్మూళనలో మహిళల పాత్ర కీలకమన్నారు. కార్యక్రమంలో సఖీ సెంటర్ వర్కర్లు సునీత, సుజాత పాల్గొన్నారు.

ఘనంగా భరతముని దివస్ వేడుకలు

చిన్నారులతో అతిథి మోహన్‌రావు, నిర్వాహకులు

వరంగల్‌చౌరస్తా/పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 14: నాట్య వేదాన్ని రచించిన భరతముని తిరునక్షత్రోత్సవాన్ని పురస్కరించుకొని సంస్కార భారతి ఆధ్వర్యంలో మట్టెవాడలోని ది టెంపుల్ బెల్స్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్‌లో భరతముని దివాస్ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సంస్కార భారతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బందెల మోహన్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన భరతముని గురించి మాట్లాడుతూ శృతిలయలు, భావతాళాలు, రాగగతులు, రస సిద్ధాంతాల ఆధారంగా భరతముని నాట్య వేదాన్ని రచించినట్లు చెప్పారు. అలాగే, భారత్ వికాస్ పరిషత్(బీవీపీ) ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో వరంగల్ దేశాయిపేటలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో 'అనీమియా ముక్త్ భారత్' కార్యక్రమం నిర్వహించారు. బీవీపీ కార్యదర్శి కె.సత్యనారాయణ హాజరయ్యారు.

అమర జవాన్ల త్యాగాలు మరువలేనివి

కరీమాబాద్, ఫిబ్రవరి 14: దేశం కోసం ప్రాణత్యాగం చేసిన జవాన్ల సేవలు మరువలేనివని సామాజిక న్యాయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ వినోద్‌కుమార్ అన్నారు. పుల్వామా ఉగ్రదాడిలో మరణించిన జవాన్లకు శుక్రవారం విద్యానగర్‌లో వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ప్రతి ఫిబ్రవరి 14న అమరవీరులకు నివాళులర్పించాలని ఆయన కోరారు. దేశ అభివృద్ధికి ఉగ్రవాదం పెనుముప్పుగా మారిందన్నారు. అమర జవాన్ల కుటుంబానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ప్రవీణ్‌కుమార్, శ్వేత, ఇర్ఫానా, యుగేంధర్, రజిత, సుప్రియా, శైలజ పాల్గొన్నారు.

వెంకటలక్ష్మి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గండ్ర, నన్నపునేని

సదానందం కుటుంబానికి పరామర్శ

గీసుగొండ, ఫిబ్రవరి 14: వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు చింతం సదానందం తల్లి వెంకటలక్ష్మి దశదినకర్మ శుక్రవారం మొగిలిచెర్లలో జరిగింది. మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణరెడ్డి, నన్నపునేని నరేందర్, బీఆర్ఎస్ నాయకులు సాంబారి సమ్మారావు, నటరాజ్, చిట్యాల మాజీ జడ్పీటీసీ సాగర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

దర్గా ఉర్సులో పాల్గొన్న నన్నపునేని

కరీమాబాద్: రంగశాయిపేటలో హజరత్ సయ్యద్ అబ్దుల్లా షహీద్ దర్గా ఉర్సుకు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 14: వరంగల్ దేశాయిపేట సబ్‌స్టేషన్ ఫీడర్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని అధికారులు తెలిపారు. దేశాయిపేట, బాలాజీనగర్ జంక్ష